సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 23 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 236
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివిపెట్టాడు
ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది
కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక

హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను

మిగతా 2 లో..



## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం.

మిగతా 2 లో..

పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు విషయంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో షాక్ తగిలింది. ఈ కమిటీపై స్టే విధించి రద్దు చేయాలనే విషయంపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయనే విషయం నిగ్గుతేల్చేందుకు పీసీ ఘోష్ కమిటీని తెలంగాణ ప్రభుత్వం నియమించింది. అందర్నీ విచారించిన కమిటీ ప్రాజెక్టులో లోపాలపై ప్రభుత్వానికి నివేదించింది. రాజకీయ కక్ష సాధింపుతో చేస్తున్న చర్యలను అడ్డుకోవాలని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిటీ రిపోర్టు రద్దు చేయాలని రిక్వస్ట్ పెట్టారు. దీనిపై వాదనలు విపించిన ఏజీ... కాళేశ్వరం కమిషన్ నివేదిక ను అసెంబ్లీ లో ప్రవేశ పెడుతామన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టాకే చర్యలు తీసుకుంటామన్నారు అడ్వకేట్ జనరల్. అసెంబ్లీలో చర్చించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.



# మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

- ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యంకాదు
- హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు
- చీఫ్ జస్టిస్ కమిషన్ రిపోర్టు ఇంకా అందలేదు
- నివేదికను వెబ్‌సైట్‌లో ఎలా అప్లోడ్ చేస్తారు?
- వెబ్‌సైట్‌లో రిపోర్టును వెంటనే తొలగించాలి
- 3 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలి
- ప్రభుత్వాన్ని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు
- విచారణ నాలుగు వారాలకు వాయిదా

హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర

మిగతా 2 లో..





# కమ్యూనిస్టు యోధుడు కన్నుమూత

## సురవరం సుధాకర్ రెడ్డి ఇకలేరు

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- సురవరం మృతిపై పలువురు నేతల సంతాపం



న్యూఢిల్లీ,ఆగస్ట్22(సాక్ష్యం):
వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది. సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో

మిగతా 2 లో..

## బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు చేయండి
వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(సాక్ష్యం):
వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

మిగతా 3 లో..



## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన
ఓటు సవరణకు గడువు పెంచాలని ఈసీకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,ఆగస్ట్22(సాక్ష్యం):
బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది

మిగతా 3 లో..

# చట్టానికి ఎవరూ అతీతులు కారు

- అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు
- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా?
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి



పాట్నా,ఆగస్ట్22(సాక్ష్యం):
అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న

మిగతా 2 లో..

## కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కేసీఆర్ పాలనంటే తెలిసింది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే

మిగతా 3 లో..

## సీఎస్‌ఆర్ నిధులతో మండలానికో

# అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
సీఎస్‌ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు.

మిగతా 3 లో..

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం):
తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.

మిగతా 3 లో..



## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

హైదరాబాద్,ఆగస్ట్22(సాక్ష్యం): నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు.

మిగతా 3 లో..

## యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

సిద్దిపేట,ఆగస్ట్22(సాక్ష్యం):
ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశంగా వ్యవహరిస్తూ విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతువు... ఇది అందరికీ తెలుసు. కానీ మోదీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోదీ దేశానికి ఏమిచేయలేదని... మోదీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జగన్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోదీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగురించి కూడా గుర్తు చేసుకుంటే మంచిది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. దేశంలో ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టాలి. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోదీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మొస్సోలినీలను మించారు. మోదీని గురించి మాట్లాడే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

## కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

మొదటిపేజీ తరువాయి..

రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు.పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.



## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

మొదటిపేజీ తరువాయి..

తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.



## 25న తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..



మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.


ACRE MAKING ASSETS WORK

**అసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్**

రిజిష్టర్డ్ ఆఫీస్: 14వ అంతస్తు, ఈరోస్ కార్పొరేట్ టవర్, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019
కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం. 502, 5వ అంతస్తు, సి వింగ్, వన్ బికెసి, ప్లాట్ నెం. సి 66, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబై - 400 051

**అనుబంధం IV-A స్థిరాస్తి అమ్మకానికి అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, రూల్ 8(6) నిబంధనతో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకానికి నోటీసు,
ఇందుమూలముగా సాధారణ ప్రజలు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా దోనూరు రమ్య మరియు దోనూరు తిరుమల్ రెడ్డి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న **లోన్ అకౌంట్ నంబర్** AFH000600493944 సంబంధించి **రూ.53,11,121/- (రూపాయలు యాభై మూడు లక్షల పదకొండు వేల నూట ఇరవై ఒక్క మాత్రమే) [అంటే, రూ.44,09,346/- (రూపాయలు నలభై నాలుగు లక్షల తొమ్మిది వేల మూడు వందల నలభై ఆరు మాత్రమే)]** మరియు **లోన్ అకౌంట్ నంబర్ AFH000600506815 సంబంధించి రూ. 9,01,775/- (రూపాయలు తొమ్మిది లక్షల ఒక వేయి ఏడు వందల డెబ్బై ఐదు మాత్రమే) బకాయిలు** అసలు, ఏరియర్స్ **(ఆలస్య ఛార్జీలతో సహా)** మరియు **21.08.2025** వరకు **వడ్డీతో** లోన్ ఒప్పందాలు మరియు ఇతర సంబంధిత లోన్ డాక్యుమెంట్(లు) **22.08.2025 తేదీ** నుండి లీగల్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు రాబట్టుకునేందుకు **ACRE-166**-ట్రస్ట్ **[CIN: U65993DL2002PLC115769] ("సెక్యూర్డ్ క్రెడిటర్")** యొక్క ట్రస్టీగా వ్యవహరించే, అసెట్స్ కేర్ & రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న భౌతిక స్వాధీనాన్ని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన 23 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 12:30 గంటల నుండి 1:30 గం॥ల వరకు విక్రయించబడుతుంది.
పైన పేర్కొన్న లోన్ ఖాతా నంబర్ **AFH000600493944** మరియు **AFH000600506815**, అన్ని హక్కులు, టైటిల్(లు), వడ్డీ(లు), అంతర్లీన భద్రత(లు), ప్రతిజ్ఞ(లు) మరియు/లేదా హామీ(లు), స్థిరాస్తితో సహా, యెస్ బ్యాంక్ లిమిటెడ్ ద్వారా J.C. ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించబడింది, JCF YES ట్రస్ట్ 2022-23/1 (JCF ARC) ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు. 16-12-2022 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం మరియు 04-07-2024 నాటి రెక్టిఫికేషన్ డీడ్ ద్వారా ట్రస్ట్ చదవబడింది. 13-12-2024 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం, ACRE-166 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న JCF ARC ద్వారా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు మరియు అనుకూలంగా ఈ లోన్ ఖాతాలు కేటాయించబడ్డాయి.
స్థిరాస్తుల రిజర్వ్ ధర **రూ.45,00,000/- (రూపాయలు నలభై ఐదు లక్షలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ("ఇఎండి") **రూ.4,50,000/- (రూపాయలు నాలుగు లక్షల యాభై వేలు మాత్రమే)** అంటే రిజర్వ్ ధరలో 10%కి సమానం.

**స్థిరాస్తి యొక్క వివరణ**

రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ రెవెన్యూ మండలం, ఎల్.బి. నగర్ మునిసిపాలిటీ, (గ్రేటర్ హైదరాబాద్ మునిసిపాలిటీ కార్పొరేషన్, ఎల్.బి. నగర్ సర్కిల్ కింద), మన్సూరాబాద్ గ్రామం, గతంలో విశాలాంధ్ర కాలనీ, సర్వే నంబర్ 66/P పాత మరియు 9 కొత్త, వార్డ్ నంబర్ 3, బ్లాక్ నంబర్ 12, రాక్ హిల్స్ కాలనీలో, తిరుమల టవర్స్ కాంప్లెక్స్ యొక్క ఐదవ అంతస్తులో సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నంబర్ 504, సాధారణ ప్రాంతంతో సహా 1040 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ప్రాంతంతో పాటు 45 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమి లేదా 37.62 చదరపు మీటర్లకు సమానమైన భూమి యొక్క యావత్తు మరియు సరిహద్దులుగా ఉత్తరం : పొరుగువారి భూమి దక్షిణం: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు తూర్పు: దుర్గా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్లు పశ్చిమం: కమ్మ సేవా సంఘం భూమి
**ఐదవ అంతస్తులో ఫ్లాట్ నంబర్ 504 సరిహద్దులు.** ఉత్తరం:ఓపెన్ టు స్కై దక్షిణం: కారిడార్ తూర్పు: ఓపెన్ టు స్కై పశ్చిమం: ఓపెన్ టు స్కై
గమనిక:- 1) వేలం అమ్మకం www.auctionfocus.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది మరియు చెల్లుబాటు అయ్యే ఇమెయిల్, ఐడి ప్రూఫ్ & ఫోటో ప్రూఫ్, పాన్ కార్డ్ కలిగి ఉన్న బిడ్డర్లు మరియు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా EMD చెల్లింపును సక్రమంగా చెల్లించిన బిడ్డర్లు మాత్రమే ఈ **"ఆన్‌లైన్ ఇ-వేలంలో"** పాల్గొనడానికి అర్హులు. 2) ఉద్దేశించిన బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా వారి EMDని చెల్లింపు ద్వారా ఈ క్రింది చిరునామాకు సమర్పించాలి: **లబ్ధిదారుని పేరు:** ACRE-166-ట్రస్ట్, **బ్యాంక్ పేరు: IDBI BANK LTD, బ్యాంక్ ఖాతా నం. 0901102000042112, IFSC కోడ్: IBKL0000901. 3) EMDతో పాటు బిడ్ ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ 22-09-2025. 4) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి** www.acreindia.in / www.auctionfocus.in వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా దయచేసి **సంప్రదించండి శ్రీ విక్రమ్ శెట్టి, ఫోన్ +91-98804-05324, శ్రీ రోహన్ సావంత్, ఫోన్ +91-98331-43013** ఇ-మెయిల్: rohan.sawant@acreindia.in; **హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి** : support@auctionfocus.in

**అధీకృత అధికారి**

**తేది: 23.08.2025** — **అసెట్స్ కేర్ & పునర్నిర్మాణ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్.**

**ప్రదేశం: తెలంగాణ** — **ACRE-166-ట్రస్ట్ యొక్క ట్రస్టీ**


# చట్టానికి ఎవరూ అతీతులు కారు

మొదటిపేజీ తరువాయి..

బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ-పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..



1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటల్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ-హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

## కమ్యూనిస్టు యోధుడు కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు.
కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.




Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

**ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)**
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, #10-3-163 & 10-3-163/A,
ప్లాట్ నం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com
కాంటాక్ట్ నం: 040-27725283

**Ref No.:13(8)/2752/ARMB-HYD/2025-26/JSLV** — **Date: 21/08/2025**

**సెక్షన్ 13 (8) కింద రుణగ్రహీత/ హామీదారులు/తనఖాదారునికి విమోచన నోటీసు:**

**1. M/s. శ్రీ JSLV ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)** చిరునామా: ఫ్లాట్ నెం 204, కళ్యాణి హాబిటాట్, ప్లాట్ నెం 468 ఫేజ్ 3, రోడ్ నెం 87, హైదరాబాద్, తెలంగాణ-500033 **2. శ్రీ మొహమ్మద్ షుజావుద్దీన్ (డైరెక్టర్ డైరెక్టర్ & తనఖాదారు) చిరునామా:** Co బహాదున్ మొహమ్మద్, 11 55 334 డి రెడ్ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500004 **3.శ్రీమతి కాకర్ల షమి (డైరెక్టర్ డైరెక్టర్ & తనఖాదారు)** చిరునామా: D/o రవీంద్రబాబు, 2, తూర్పు వీరాయపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523252.

డియర్ సర్/మేడమ్,
**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13 (8) కింద విముక్తి హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్"గా పేర్కొనబడతారు) చట్టం కింద నియమించబడిన అధీకృత అధికారిగా సర్ఫేసీ రూల్స్‌లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) క్రింద మీ అందరికి ఈ నోటీసును జారీ చేస్తున్నాము.
**మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలత/సంస్థకు M/s 1) M/s. శ్రీ JSLV ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు 2. శ్రీ మొహమ్మద్ షుజావుద్దీన్ (డైరెక్టర్ & తనఖాదారు) 3. శ్రీమతి కాకర్ల షమి (డైరెక్టర్)వారిని రూ. 1,02,00,213.86 /- (ఒక కోటి రెండు లక్షల రెండు వందల పదమూడు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) మాత్రమే) మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని కోరుతూ 23.06.2023న డిమాండ్ నోటీసులను జారీ చేశారు.**
రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 07.10.2023 నాటి స్వాధీన నోటీసులో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనపరుచుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీన నోటీసును మన తెలంగాణ (తెలుగు) మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో 10.10.2023న ప్రచురించడం జరిగింది.**
SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలను SARFAESI నియమాలలోని నియమం 8(6) తో చదవడానికి అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన **30 రోజులలోపు,** సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. **21.08.2025 నాటికి రూ. 1,38,94,428.30 /- (రూపాయలు ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల తొంబై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మరియు ముప్పై పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలను పూర్తిగా చెల్లించాలి. లేని పక్షంలో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలలో ప్రచురించబడుతుంది.
**I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా, లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా, లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా,** లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా మీరు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.
**ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా ఏదైనా ఇతర చట్టం కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలిగించదు.**

(సెక్యూరిటీ అసెట్స్ వివరాలు)

| స్థిరాస్తి | టైటిల్ హోల్డర్ పేరు |
|---|---|
| తనఖాగా ఉంచిన ఆస్తి వివరాలు : **మునిసిపల్ నెం.11-5-334/C7d/301, (PTI నం. 1071102766) కలిగిన నివాస ఫ్లాట్ నెం.301, 4వ అంతస్తులో, "సనా ఛాయిస్ ఆర్కేడ్" బేరింగ్ మునిసిపల్ నెం. 11-5-334,** రెడ్ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ- 500004 విస్తీర్ణం 1490 చదరపు అడుగులు, దానితో పాటు ఒక కారు పార్కింగ్, 50 చదరపు గజాలు లేదా 41.8 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని భూమితో సహా. మరియు **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్, తూర్పు: ఫ్లాట్ నెం. 302, పశ్చిమం:** రెడ్ హిల్స్ వాటర్ ట్యాంక్ | శ్రీ మొహమ్మద్ షుజావుద్దీన్ తండ్రి బహాదున్ మొహమ్మద్, |

**తేది: 21/08/2025, ప్రదేశం: హైదరాబాద్** — **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

## CMR ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాండ్ ఫ్రెష్‌మెన్ ఓరియంటేషన్ డే

హైదరాబాద్(సాక్ష్యం):
CMR ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం, 20 ఆగస్టు 2025న CMR గ్రూప్ ఆడిటోరియంలో B.Tech మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం ఓరియంటేషన్ డే–2K25ని నిర్వహించింది. ఈ కార్యక్రమం 2000 మందికి పైగా విద్యార్థులను వారి తల్లిదండ్రులతో



స్వాగతించింది మరియు CMRECలో వారి విద్యా ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమం రిజిస్ట్రేషన్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పి. సింగ్ విద్యా నియమాలపై సంక్షిప్త ప్రదర్శనలు, COE డాక్టర్ ఎం. అము పరీక్ష మార్గదర్శకాలు మరియు TPO డాక్టర్ ఎం. విజయ్ కార్తీక్ శిక్షణ & నియామకాలతో ప్రారంభమైంది. ప్రజ్వల కల్చరల్ క్లబ్ సాంస్కృతిక ప్రదర్శన మరియు ఫోటోగ్రఫీ క్లబ్ ఆడియో–విజువల్ ప్రదర్శన వేడుకకు ఉత్సాహాన్నిచ్చింది. అధికారిక సెషన్‌కు దీపం వెలిగించడం మరియు ప్రార్థన ద్వారా నాయకత్వం వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. శ్రీనివాసుల రెడ్డి తన స్వాగత ప్రసంగంలో, విద్యార్థులు క్రమశిక్షణను కాపాడుకోవాలని, విద్యాపరమైన నైపుణ్యం కోసం కృషి చేయాలని మరియు వారి భవిష్యత్తును రూపొందించడానికి సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీశైలం రెడ్డి, పట్టుదల మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా సమావేశానికి స్ఫూర్తినిచ్చారు, విద్యార్థులు పెద్ద కలలు కనేలా మరియు కళాశాల వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా ప్రోత్సహించారు. విద్యా వృద్ధి మరియు వ్యక్తిగత విలువలను పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు. శ్రీ సిహెచ్. భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి మరియు వినూత్న ఆలోచనలను అవలంబించడానికి మరింత ప్రేరణనిచ్చారు, రాబోయే నాలుగు సంవత్సరాలు వారి కెరీర్‌లు మరియు వ్యక్తిత్వానికి పునాది అవుతుందని నొక్కి చెప్పారు. CMREC వారి ఆలోచనలను వాస్తవంగా మార్చడానికి పుష్కలమైన అవకాశాలను అందిస్తుందని ఆయన వారికి గుర్తు చేశారు. ముఖ్య అతిథి, స్టూడెంట్ ట్రైబ్ CEO శ్రీ శ్రీచరణ్ లక్కరాజు, కెరీర్ సంసిద్ధత, నైపుణ్య అభివృద్ధి మరియు నిరంతరం మారుతున్న ఉద్యోగ మార్కెట్‌లో అనుకూలతను కలిగి ఉండవలసిన అవసరంపై తన అంతర్దృష్టులను పంచుకుంటూ ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. ఆయన మాటలు విద్యార్థులు తమ వృద్ధికి మరియు భవిష్యత్తు విజయానికి బాధ్యత వహించేలా ప్రేరేపించాయి. H&S కన్వీనర్ మరియు HoD డాక్టర్ కె. వి. రెడ్డి ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది, తరువాత జాతీయ గీతం మరియు గ్రూప్ ఫోటో సెషన్ జరిగింది. ఓరియంటేషన్ డే–2K25 ఒక చిరస్మరణీయమైన మరియు ప్రేరణాత్మకమైన ప్రారంభం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు CMREC కుటుంబంలో చేరడంతో వారు గర్వం, విశ్వాసం మరియు ఉత్సాహాన్ని పొందారు.

## సీఎస్‌ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

మొదటిపేజీ తరువాయి..

ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్‌ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు–చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు–చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో



నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు–వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

మొదటిపేజీ తరువాయి..

12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది.

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

మొదటిపేజీ తరువాయి..

వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల



నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీల్లో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.


**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
**రిజిస్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్' అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర,
**ఫోన్ నం:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

**సికింద్రాబాద్, ఆగస్టు 22 (సాక్ష్యం)** హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, ఇతర ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ తార్నాకలోని రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా టిటిఐ బేగంపేట నాగుల అశోక్ మాట్లాడుతూ రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించే విద్యార్థుల గురించి మాట్లాడటం, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలి. రోడ్లపై ఆడకూడదు, నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌ను ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌పై నడుస్తున్నప్పుడు వ్యతిరేక దిశలో నడవాలన్నారు. పిల్లలు మీ తల్లిదండ్రులకు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలని చూసించారు.బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మీరు బాగా చదువుకుని నీ తల్లిదండ్రులను గర్వపడేలా అందరు ఉండాలి అని మరియు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ మరియు సురక్షితంగా ఉండండి చెప్పారు. ఈ కార్యక్రమం లో ఓయూ సబ్ ఇన్స్పెక్ట ర్ శరత్ చంద్ర, ప్రిన్సిపాల్ డా.సుశీల్,తుకారం, అంబెడ్కర్, డా.సోపన్ కాశినాథ్, జమ్ షడ్ చౌదరి, సుమారుగా 300 విద్యాతులు మరియు బేగంపేట టిటిఐ సిబ్బంది సాయి,ప్రొ. కృష్ణ పాల్గొన్నారు.

# తండా బిడ్డకు ఓయూ డాక్టరేట్

- ఓయూలో మెరిసిన మట్టిలో మాణిక్యం డాక్టర్ భూక్యా నాగేశ్వరావు
- అభినందించిన కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 22 (సాక్ష్యం న్యూస్)** అత్యంత విశేషమైన డాక్టరేట్ డిగ్రీ ను సాధించడం సాధారణంగా చాలా కష్టంమారుమూల మోదుగడ్డ తండా నుండి మెదడులోని కనితి మరియు దానిలో వచ్చే క్యాన్సర్ రకాలపై పరిశోధన చేసి ఓయూ డాక్టరేట్ సాధించిన భూక్యా నాగేశ్వరరావు ను ప్రముఖ పారిశ్రామికవేత్త కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్ ప్రత్యేకంగా అభినందించారు.. సిరోలు మండలం మోదుగడ్డ తండా నుండి డాక్టరేట్ సాధించినందుకు భూక్యా నాగేశ్వరరావును కిసాన్ పరివార్ సిరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్,జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు, కిసాన్ పరివార్ వారియర్స్ అభినందనలు తెలియజేశారు.. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి మెదడులోని కనితి మరియు దానిలో వచ్చే క్యాన్సర్ రకాలపై పరిశోధన చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని,గిరిజన జాతికి, పుట్టిన మోదుగడ్డ తండకు, మహుబూబాద్ జిల్లా కు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారన్నారు.

**డాక్టరేట్ సాధించిన భూక్యా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ**

మోదుగుడ్డ తండా, సిరోలు మండలం, మహబూబాబాద్ జిల్లా కు చెందిన భూక్యా హర్జ-బీభమ్మ కుమారుడైన, భూక్యా నాగేశ్వరరావు మారుమూల ప్రాంతం గిరిజన తండా నుండు పేద కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే చదువుపై మిక్కిలి ప్రేమతో,ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, చదువుపై ఉన్న ఆసక్తిని పట్టు వీడవని విక్రమార్కులాగా కష్టపడి ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ కాన్వకేషన్లో ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్, ఇస్రో చైర్మన్ డాక్టర్ . వి.నారాయణన్ చేతుల మీదుగా పి.హెచ్.డి అవార్డు అందుకోవడం జరిగినది. తను చేసిన పరిశోధన మెదడులోని కనితీ మరియు దానిలో క్యాన్సర్ రకాలు అనే అంశం మీద ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో"లోతైన అభ్యాసాన్ని ఉపయోగించి మెదడు విశ్లేషణ మరియు విభజన"కనితి విభజనలు మరియు క్యాన్సర్ రకాలను కొనుక్కోవడం జరిగినది.ఈ పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీ.హెచ్.డి అవార్డు ఇచ్చారు. నేను చేసిన పరిశోధన విజయవంతమై, పి.హెచ్.డి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది అని, ఇది మన జిల్లా వాసులకు అంకితం అని, నన్ను ప్రోత్సహించిన నా గురువులకు, నాకు అండగా నిలబడిన నా స్నేహితులు, బంధువులు మరియు నా ఊరి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటనని అన్నారు.ఈ అవార్డు ఒక నీరుపెద యువకుడుకి వచ్చినందుకు మోదుగడ్డ తండలో పండుగ వాతావరణం సంతరించుకున్నది. అలాగే బంధుమిత్రులు మరియు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పనుల జాతర - 25, కార్యక్రమం

- అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు,
- దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ప్రభుత్వం,
- పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క









**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఆగస్టు 22 (సాక్ష్యం న్యూస్)** పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగాపనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం కొత్తగూడ, గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు, కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు,తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు,గంగారం హాస్టల్ గుంపు, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు,1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు,గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు, గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడి రాజయ్య, తదితరులు. పాల్గొన్నారు.

# ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

### రాధాకృష్ణన్ ను కలిసి అభినందించిన చంద్రబాబు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(సాక్ష్యం): దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీలో శుక్రవారం సీఎం ఆయన్ను కలిసి అభినందించారు. అనంతరం



మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?అని చంద్రబాబు అన్నారు. కూటమికి కట్టుబడి వెళతామని అన్నారు. ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను గెలిపిస్తామని అన్నారు. చంద్రబాబు వెంట తెలుగు పార్టీకి చెందిన మంత్రులు, ఎంపిలు ఉన్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

### అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

అమరావతి,ఆగస్ట్22(సాక్ష్యం): ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# ట్రాకింగ్ సిస్సటమ్ పోర్టల్‌లో సమాచారం నిక్షిప్తం

### అప్‌లో విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిందే: కలెక్టర్

విజయవాడ,ఆగస్ట్22(సాక్ష్యం): వివిధ శాఖలు, విభాగాల అంతర్గత పాలనా సామర్థ్యంతో పాటు- నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ- (ఆర్టీజీఎస్) రూపొందించిన ఎంప్లాయీ పెర్‌ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ పోర్టల్‌లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయడంపై దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈపీటీ-ఎస్ పోర్టల్‌లో సమాచారం అప్‌లోడ్ ప్రగతిపై కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ సెక్షన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లతో పాటు-శాఖలవారీగా జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు డేటా అప్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. జీవోలు, మెమోలు, సర్క్యులర్లు, నోటిఫికేషన్లు, లెటర్స్, యాక్ట్స్, విధానాల డాక్యుమెంట్లు-, ప్రొసీడింగ్స్.. ఇలా వివిధ రూపాల్లోని సమాచారాన్ని వెబ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం అనేది కనిపించకూడదని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ అనేది ఉండకకూడదని స్పష్టం చేశారు. శాఖల మధ్య డేటా యాక్సెస్, అవసరమైన సమాచారాన్ని సులభంగా తిరిగి పొందడం వంటివి ఈ పక్రియతో సరళీకృతమవుతుందని పేర్కొన్నారు. పోర్టల్‌పై అధికారులు, సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని, పోర్టల్ ఏర్పాటు- స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఏవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సలీమ్, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారి రాజేష్, మినిస్టీరియల్ సెక్షన్ అధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరి పెన్షన్ తొలగించలేదు

### వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన మంత్రి

అమరావతి,ఆగస్ట్22(సాక్ష్యం): ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలను ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిప్పికొట్టారు. అవన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేస్తూ పెన్షన్ల విషయంలో ఎలాంటి తొలగింపులు లేవన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారం చేపట్టి 15 నెలలు కావొస్తోందని.. ఈ వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం 65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోందని.. దమ్ముంటే ఆధారాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదరికం నుంచి ప్రజలు బయటకు రావాలని ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటు-న్న చాలామంది సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. భర్త చనిపోతే భార్యకు కూడా పెన్షన్ ఇస్తున్నామని.. కానీ, అనర్హులకు పెన్షన్లు రావని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ కోసం చాలామంది నమోదు చేసుకున్నారని.. అందుకే 80 వేల మందికి నోటీ-స్ ఇచ్చామని అన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే తిరిగి పెన్షన్ వస్తుందని స్పష్టం చేశారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశమని వెల్లడించారు. 9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని..7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు- మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు. 20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసిన సీఎం**

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం**

అమరావతి,ఆగస్ట్22(సాక్ష్యం): రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు- ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను



ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు-లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్లు- తాము గుర్తించినట్లు- అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటు-లో ఉంచామని వెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

**రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ**

**రైతులకు యూరియా అందక ఆందోళన**

**మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు**

నెల్లూరు,ఆగస్ట్22(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు- ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం



సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

# స్మార్ట్ కార్డుతో రేషన్ పంపిణీ

### అక్రమాలకుచెక్ పెట్టేలా చర్యలు
### మీడియాతో మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,ఆగస్ట్22(సాక్ష్యం): టెక్నాలజీ వినియోగంతో పారదర్శకతతో సంక్షేమం అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చామని ఉద్ఘాటించారు. ఈ నెల 25వ తేదీ నుంచి స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడించారు.శుక్రవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.ఈనెల 25వ తేదీన 9 జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వచ్చేనెల 15 తేదీ వరకు నాలుగు విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పండుగ వాతావరణంలో కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. 1.45కోట్ల కుటు-ంబాలకు స్మార్ట్ రైస్ కార్డులను ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల కార్డుదారులకీ స్మార్ట్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో సహా ... పలు సాంకేతిక అంశాలతో స్మార్ట్ కార్డులు తయారు చేశామని పేర్కొన్నారు. మండలాల వారీగా స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తైందని



చెప్పుకొచ్చారు. స్మార్ట్ రైస్ కార్డుతో స్వైప్ చేసి సరుకులు పొందవచ్చని సూచించారు. సరుకుల పంపిణీ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు కేంద్ర సర్వర్‌కు చేరవేస్తుందని వివరించారు. ప్రస్తుతం వృద్ధులు, వికలాంగులకు 16.70లక్షల మందికి సరుకులను డోర్ డెలివరీ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పర్యవేక్షణలో లోపం లేకుండా పకడ్బందీగా కార్డులు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఏపీ వారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకోవచ్చని సూచించారు. స్మార్ట్ కార్డుల రాకతో డీలర్ల అక్రమాలకు చెక్ పడుతుందని చెప్పుకొచ్చారు. స్మార్ట్ కార్డులతో పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా సమర్థవంతంగా పర్యవేక్షణ జరుగుతుందని వెల్లడించారు. మార్కెట్ ధరలు పెరిగినప్పుడు తప్పకుండా పౌర సరఫరాల ద్వారా అదనపు సరుకులు పంపిణీ చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈనెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు- నాదెండ్ల మనోహర్ తెలిపారు. తొలిరోజు 9 జిల్లాల్లో పంపిణీ చేస్తామన్నారు. సెప్టెంబర్ 15 వరకు మొత్తం 4 విడతల్లో పండుగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను అందిస్తామని వివరించారు. 25న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తాం. ఆ తర్వాత ఈనెల 30, వచ్చే నెల 6, 15వ తేదీల్లో విడతల వారీగా మిగిలిన జిల్లాల్లో అందిస్తాం. ప్రజాప్రతినిధులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. 1.45 కోట్ల కుటుంబాలకు మహిళల పేరిట తయారు చేసిన స్మార్ట్ రైస్ కార్డుదారులకు ఉచితంగా ఇంటింటికీ వెళ్లి అందజేస్తాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 6.70లక్షల మందితో పాటు- చిరునామా మార్పు చేసుకున్నవారికీ ఇస్తాం. రాష్ట్రంలో ఇతర జిల్లాలకు వలస వెళ్లినవారు.. పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే కుటుంబ వివరాలు సహా సరకుల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చని మనోహర్ తెలిపారు.

# వ్యర్థాల పునర్వినియోగంతో విలువైన ఉత్పత్తులు

### కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య

విజయవాడ,ఆగస్ట్22(సాక్ష్యం): వ్యర్థాలను రీసైక్లింగ్, పునర్వినియోగం, సృజనాత్మక మార్పుల ద్వారా విలువైన ఉత్పత్తులుగా మార్చొచ్చని, ఆ దిశగా అడుగులు వేస్తే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య అన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలూ, వ్యవసాయ రంగం, పశుసంవర్ధక శాఖ, మత్స్య తదితర రంగాల నుంచి వచ్చే వ్యర్థాలను నిరుపయోగంగా నేలపాలు చేయకుండా... సందప సృష్టించే వనరుగా భావించాలని ఆకాంక్షించారు. ఆ వనరులు వినియోగించుకుని ఉపాధిని పెంచుకుంటూ ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశాలు ఎలా కల్పించాలనే ఉద్దేశంతో- వివిధ రంగాలకు సంబంధించిన వ్యర్థాలు ఎంత వస్తున్నాయి? వాటిని ఎలా వాడుతున్నారు? ఏ విధంగా పునర్వినియోగంలోకి తీసుకురావాలి? కొత్తగా ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పాలి? తద్వారా పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చు అనే అంశం పైన విజయవాడలోని కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం వర్క్ షాపు జరిగింది. పీసీబీ ఛైర్మన్ డా.పి.క్రిష్ణయ్య, మెంబర్ సెక్రటరీ ఐ.ఎఫ్.ఎస్ శ్రీ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తోపాటు- వ్యవసాయ శాఖ ఇతర ఉన్నతాధికారులూ, విశ్వవిద్యాలయాల ఉపకులపతులూ హాజరయ్యారు. వ్యవసాయం, ఆక్వా, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ తదితర రంగాల్లో ఏ మేరకు వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి, వాటిని ఎలా నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయో వివరించారు పీసీబీ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. రాజశేఖర్. వర్క్ షాపులో పాల్గొన్న నిపుణులూ తమ తమ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను చర్చించడంతోపాటు- తగిన సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో వ్యర్థాలకు అడ్డు కట్ట వేయడంతోపాటు- ఆయా రంగాల్లో మెరుగైన రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు-తో- అటు- వ్యర్థాల భారం తగ్గుంది. ఇటు- ఉపాధి అవకాశాలూ మెరుగై ఆర్థిక వనరులు సమకూరుతాయని వారంతా తెలియజేశారు. ఈ సందర్భంగా పీసీబీ ఛైర్మన్ క్రిష్ణయ్య మాట్లాడుతూ...'మంత్రివర్గ సమావేశంలో ఆమోదం పొందిన రీసైక్లింగ్ పాలసీ ద్వారా పర్యావరణ అనుకూల పరిశ్రమలు ఎక్కువగా వస్తాయి. రీసైక్లింగ్ కు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వటం ద్వారా అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలో ఎక్కువగా పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది' అన్నారు. అంతేకాక, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించడంలో భాగంగా మల్చింగ్ ఫిల్మ్, డ్రిప్ ఇరిగేషన్ లో సన్నటి ప్లాస్టిక్ పైపులు, మత్స్య రంగంలో మత్స్యకారులు వాడని వలలు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు, హార్టికల్చర్ లో ఎ÷-లాస్టిక్ తో రూపొందించిన షేడ్ నెట్ల వాడకం వల్ల నేల తల్లికి ఎంతో హాని జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాటి తయారీలో ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

# పర్యాటకంగా కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం అభివృద్ధి

### వాటిని ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలి.. అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సమీక్ష

విజయవాడ,ఆగస్ట్22(సాక్ష్యం): జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం, గాంధీ హిల్, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, మొగల్రాజపురం గుహలు, మూలపాడు బట్టర్‌ఫ్లై పార్కు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు- కనకదుర్గమ్మ దేవాలయం, గుణదల మేరీమాత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి అనేక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన ఇగ్నైట్ సెల్‌ను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాకి గేట్‌వే అయిన ఎన్‌టీ-ఆర్ జిల్లాలో పర్యాటకులు, సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది విజయవాడ నగరానికి విచ్చేస్తున్న తరుణంలో పర్యాటక ప్రాంతాల్లో పర్యటించేలా పర్యాటకులను ఆకర్షించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటు-లోకి తెచ్చేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవానీ ద్వీపాన్ని పర్యాటకులతో పాటు- నగరవాసులు సందర్శించేందుకు వీలుగా వారాంతాల్లో వినోద, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు- వివిధ వర్గాల్లో ప్రతిభను వెలికితీసే పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న దసరా మహోత్సవాల్లో విజయవాడ ఉత్సవాన్ని నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవాడ నగరానికి వన్నెతెచ్చే రీతిలో ఉంటాయన్నారు. విద్యలవాడ విజయవాడ నగరంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా మార్చేందుకు, పర్యాటక శాఖతో పాటు- ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణను రూపొందించి ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చిట్యాల ఆగస్టు 22(సాక్ష్యం)** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బిసి బాలుర హాస్టల్లో వెలిమినేడు వైద్యాధికారి యు నరసింహ ఆధ్వర్యంలో ఆరోగ్య మేళ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు నివారణ గురించి వివరించడమైనది అలాగే విద్యార్థులకు జ్వరపరీక్షలు,ఇతర వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్యాధికారి పరీక్షించి వాటితో పాటు మాత్రలను ఇవ్వడం జరిగింది హాస్టల్ నందు శానిటైజేషన్,విద్యార్థుల గదులను పర్యవేక్షించి దోమలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి హాస్టల్లో వార్డెన్ కు తగు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఏ నర్సింగరాజు,సిహెచ్ఓ శ్రీనివాస చక్రవర్తి, సూపర్వైజర్ లక్ష్మి, ఏఎన్ఎంలు పార్వతి, అండాలు, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, ఆయాలు మమత, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొబ్బలమ్మ తల్లి జాతర



**కోదాడ ఆగస్టు 22 (సాక్ష్యం)** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండ లో కొలువైన బొబ్బలమ్మ తల్లి జాతర ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగినీ కళా స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాద స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలన్నారు. ఈ కార్యక్రమంలో చట్టు భాను ప్రసాద్, గోపి చారి, రజిని వినోద్, గోపి, సిద్దు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాను యూరియా పై రైతులకు అవగాహన సదస్సు





**సాక్ష్యం న్యూస్ డిండి** నానో యూరియా వినియోగం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. నానో యూరియా ద్రవ రూపంలో చిన్న డబ్బాలో లభిస్తుంది. నిల్వ మరియు రవాణా సులభంగా ఉంటుంది.ఇందులో పంటలకు అవసరమైన నత్రజని సమృద్ధిగా లభిస్తుంది. పంట దిగుబడి మరియు నాణ్యతను సాంప్రదాయ యూరియా కంటే నేల గాలి మరియు నీటి కాలుష్యం తగ్గిస్తుంది.సాంప్రదాయ యూరియా బస్తా రూ. 266 కాగా రూ.225 లకు వచ్చే నానో యూరియా అర లీటర్ డబ్బా ఎకరా పొలానికి సరిపోతుంది.తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందించే నానో యూరియా పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

## మార్వాడీల గోబ్యాక్ అంటూ కోదాడలో నిరసన



**కోదాడ ఆగస్టు 22 (సాక్ష్యం)** జీఎస్టీ చెల్లించకుండా నకిలీ వస్తువులు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తూ స్థానిక వ్యాపారస్తుల పొట్ట కొడుతున్న మార్వాడీలు ఈ ప్రాంతం నుంచి వెళ్ళిపోవాలని స్థానిక వ్యాపారస్తులు కోదాడలో శుక్రవారం తీవ్ర స్థాయిలో నిరసన తెలిపారు. దుకాణాలు మూసివేసి నకిలీ వస్తువులు అమ్మకాలు నిషేధించాలని ప్లకార్డులు చేతభూనీ ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. ఈ నిరసనలో పలు వ్యాపారసంఘాల నాయకులు మేళ్లచెరువు కిషోర్, కొత్తూరు కిషోర్, పూర్ణయ్య, శ్రీనివాస్, చల్లా విజయ్ శేఖర్, పెద్ది అంజయ్య, బండారు వెంకన్న, రేపూరి వెంకటాచారి, వీరభద్ర చారి, పిల్లుట్ల శ్రీను, బ్రహ్మం, శ్రీను, వివిధ వ్యాపారాల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## సర్వజీవరాశులకు వర్తించే బోధ చెప్పిన శ్రీకృష్ణుడే జగద్గురువు

### – హుజూర్ నగర్‌లో శ్రీకృష్ణప్రతిమ ఊరేగింపుతో ముగిసిన జన్మాష్టమి వేడుకలు



**కోదాడ ఆగస్టు 22 (సాక్ష్యం)** సర్వజీవరాశులు కర్మ(జన్మ)ల నుంచి బయటపడి దేవుడిలోకి ఐక్యం అయ్యేందుకు అవసరమైన జ్ఞానాన్ని బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలో చైతన్య స్కూల్ దగ్గర పోటు వెంకటేశ్వర్లు, వాణి దంపతుల నివాసంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముగిశాయి. వేడుకల ముగింపు సందర్భంగా శ్రీకృష్ణ ప్రతిమను పల్లకీలో ఉంచి పట్టణంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత జ్ఞానం కుల, మతాలతో సంబంధం లేకుండా సర్వజీవరాశులకు వర్తిస్తుందన్నారు. శ్రీకృష్ణ జన్మానష్టమి ఇంట్లో చేసుకునే పండుగ కాదని, పూర్వం వీధిలో బహిరంగంగా రోజుల తరబడి అతిపెద్ద ఉత్సవంలా చేసుకునే శ్రీకృష్ణాష్టమి వేడుకలు నేడు నిర్వహించకపోవడం విచారకరం అన్నారు. జగద్గురువు శ్రీకృష్ణుడు చూపిన భగవద్గీత జ్ఞానాన్ని ప్రజలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలు చదివి దేవుడి జ్ఞానం తెలుసుకోవాలని కోరారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు 101 గ్రంథాలు రచించి ప్రజలకు అందుబాటులోకి తేవడం మన అదృష్టమన్నారు. పలు ప్రాంతాల నుంచి త్రైత జ్ఞానులు హాజరయ్యారు. వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## గుడిబండ ఎరువుల స్టాక్ పాయింట్‌ను పరిశీలించిన అధికారులు




**కోదాడ ఆగస్టు 22( సాక్ష్యం)** కోదాడ సహకార సంఘం బ్రాంచ్ గుడిబండ ఎరువుల స్టాక్ పాయింట్ ను నూతనంగా కోదాడ ఏడిఏ పదవి బాధ్యతలు చేపట్టిన ప్రశాంతి, ఏవో రజిని శుక్రవారం పరిశీలించారు. యూరియా కొరత లేదు అందరికీ అందుబాటులో ఉన్నది అని తెలుపుతూ ప్రతి ఒక్క రైతు నానో యూరియాను వరి పై స్ప్రే చేయవలసిందిగా తెలియజేసినారు, ఎకరానికి 500 ఎంఎల్ నానో యూరియా స్ప్రే చేయాలి, అలాగే అనేక రకాల పురుగు మందులతో కలిపి కూడా పిచికారి చేయవచ్చును. ఈ విధంగా చేసినచొ రైతులకు సమయం కూడా ఆదా అవుతుంది అని తెలిపినారు ,రానున్న రోజుల్లో నాను యూరియాను విరివిగా వాడవలసింది గా రైతులకి సూచనలు చేసినారు. కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి సెంటర్ ఇన్చార్జి సురేందర్ రెడ్డి రైతులు ఖమ్మం ఉపేందర్ ,రవి ,ఏసు ,జానిమియా పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసా

### కోదాడ ప్రభుత్వాస్పత్రిలో సిటి స్కాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి – రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు





**కోదాడ ఆగస్టు 22 (సాక్ష్యం)** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ దవఖానాలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల దవఖానను నిర్మిస్తున్నట్లు తెలిపారు. విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు 21 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అభివృద్ధి పనుల్లో భాగంగారోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చిలుకూరు లో సీఆర్ఆర్ నిధులు రూ 1.08 కోట్లతో చిలుకూరు నుండి జానకి నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. నడిగూడెం మండలం, నారాయణ పురం లో సీఆర్ఆర్ నిధులు రూ3.20 కోట్లతో నారాయణ పురం నుండి కాగిత రామచంద్రాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పద్మావతి శంకకుస్థాపన చేశారు. అదేవిధంగా సీఆర్ఆర్ నిధులు రూ 2కోట్లతో కేశవా పురం నుండి వల్లాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈగా బద్రు నాయక్



**సాక్ష్యం న్యూస్ నల్లగొండ** నల్గొండ ఇరిగేషన్ సర్కిల్ సూపర్ఇండెంట్ ఇంజనీర్ (ఫుల్ అడిషనల్ ఛార్జ్ ) గా ధారావత్ బద్రు నాయక్ గారు బాధ్యతలు తీసుకోవడం జరిగినది గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ హోదాలలో వివిధ ప్రదేశాలలో పనిచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యోగ కాలంలో అంచలంచెలుగా ఎదిగి నేడు ఎస్సీ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సిబ్బందికి ఉద్యోగ ధర్మం పట్ల పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రాజారత్నం టెక్నికల్ సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ బీజేపీ మండల, పట్టణ అధ్యక్షుల ముందస్తు అరెస్ట్






**నారాయణ ఖేడ్ ఆగష్టు 22( సాక్ష్యం న్యూస్ )** రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా ధ్వంసమైన చెరువులు, రోడ్లు, యూరియా కొరత వంటి సమస్యల గురించి నిరసన ప్రదర్శనలు చేయడానికి ప్రయత్నించిన బీజేపీ నాయకులను ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ చేసింది. ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సమస్యలను పరిష్కరించమని కోరుతూ, సెక్రటేరియట్‌ను ముట్టడి చేయాలని బీజేపీ నిర్ణయించింది. ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ప్రణాళికలు రూపొందించారు. నిరసన ప్రదర్శనల వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండటానికి, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మండల అధ్యక్షులు దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, యువ మోర్చా మండల అధ్యక్షులు భూంరాజ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు పవన్ సాయందర్ లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ చర్యలు ప్రతిపక్ష నాయకుల నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. బీజేపీ నాయకులు ప్రభుత్వం నిరసన ప్రదర్శనలను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కును తొలగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పరిస్థితి దారుణంగా ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి






**కోదాడ ఆగస్టు 22 (సాక్ష్యం)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పలు పథకాలను ప్రజలుసద్వినియోగం చేసుకోని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీడీఓ ఇస్సాక్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉపాధీహామి నిధులు రూ.3లక్షల వ్యయంతో నిర్మించిన నాటుకోళ్ల షెడ్ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత రైతులు. ప్రజల కోసం ఉపాధీ హామి నిధులతో జీవాలు. నాటుకోళ్ల షెడ్లు చేపల చెరువుల తవ్వకాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి వరప్రసాదొడ్డి. ఏపీఓ శానియా, ఇర్ల సీతరాంరెడ్డి, మందలపు శేషు. గద్దల వెంకటేశ్వర్లు. పాలకి సురేష్.. చౌడం హనుమంతరావు. నంబూరి సూర్యం, లక్ష్మణావు, బెంజిమెన్. శరభేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే హెూదా ఉంది అని మర్చిపోతున్నావు



**నారాయణ ఖేడ్ ఆగష్టు 22( సాక్ష్యం న్యూస్ )** కల్హేర్ మండలం కిస్టాపూర్ సొసైటీపై కాంగ్రెస్ నాయకులు కక్ష కడుతున్నారని పిఎసిఎస్ చైర్మన్ కృష్ణగౌడ్ ఆరోపించారు. నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన, పాలన చేతకాక కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే హెూదా మర్చిపోయి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణగౌడ్%ొ% "అవినీతి చేస్తే ప్రభుత్వం కాంగ్రెస్దే%ొ% దమ్ముంటే నిరూపించండి" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కిస్టాపూర్ సొసైటీపై ఆరోపణలు రాజకీయ వేడి రగిలిస్తున్నాయి.

## నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన అజెండా

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ ఆగస్టు 22 (సాక్ష్యం న్యూస్)** రసూల్ పుర సిల్వర్ కాంపౌండ్ డబుల్ బెడ్ రూం ప్రాంగణంలోని ప్రజల మంచినీటి అవసరాలను తీర్చేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో శుక్రవారం డబుల్ బెడ్ రూం వాసులతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి బోర్ వెల్ వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన అజెండా గా పనిచేస్తానని, గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఇక్కడి ప్రజల కనీస అవసరాలు పట్టించుకోలేదని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తీసుకువచ్చానని, తక్షణ అవసరాలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి నిధులను వెచ్చిస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే గా ఎన్నికైన నేను నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు: అలిగే జీవన్



**నారాయణ ఖేడ్ ఆగష్టు 22( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గంలో మార్వాడి గో బ్యాక్ ఉద్యమం లో భాగంగా ఓయూ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ఖేడ్ జేఏసీ కన్వీనర్ అలిగే జీవన్ ను ఉదయం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. దళిత యువకుడిపై దాడి కి నిరసనగా ఖేడ్ బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ మార్వాడి వ్యాపారుల అరాచకాలు ఎక్కువయ్యాయని, దాడి చేసిన వారిని అరెస్టు చేయాలనీ, లేని పక్షం లో ఉద్యమాన్నీ ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందించాలని

## సీఎంఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ : ఆగస్టు 22** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గండి నాగరాజు ప్రధాన కార్యదర్శిమంతెన మణికుమార్ జిల్లా అధికార ప్రతినిధి వంగ భీమ్ రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జనగామలో శాంతియుతంగా 423 రోజుల రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని కోటి సంతకాల సేకరించి రాష్ట్రపతికి పంపించామని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 17,000 మంది రక్తదానం చేసి దశాబ్ద కాలం ఉద్యమాలు చేసి అమూల్యమైన సమయాన్ని డబ్బును కోల్పోయామని తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన 250 గజాల ఇంటి స్థలాన్ని ప్రత్యేక ఉద్యమకారుల కు అందించాలని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్లు కేటాయించాలని గుర్తింపు కార్డులను అందించాలని 25 వేల పెన్షన్ మంజూరు చేయాలని ఉద్యమకారుల కుటుంబాల పిల్లలకు చదివినంత చదువు చదివించేలా ఫీజు రాయితీ అందించాలని తెలంగాణ ఉద్యమకారులకు బస్సు రైల్వే సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## సైనిక్ స్కూల్లో ఎన్ సిసీ సెలక్షన్



**ఖానాపురం (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్లో సీనియర్ డివిజన్ ఎన్ సిసీ లో గల ఖాళీలను డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల నుండి ఎన్నుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సీనియర్ డివిజన్ లో గల 27 ఖాళీల కొరకు 63 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ విద్యార్థులను ఎన్సిసి అధికారులు మహమ్మద్ ఆజం అలీ, దినకర్ ముండే ల పర్యవేక్షణలో మరియు కళాశాల ఎన్సిసి అధికారి కిరణ్ సమక్షంలో హైట్ ,వెయిట్, రన్నింగ్ సిట్ అప్, చిన్నప్ ,స్కిన్ జంప్, రోప్,టైర్ మొదలైన శారీరక పరీక్షలతో పాటు వ్రాత పరీక్ష నిర్వహించి సమర్ధవంతమైన విద్యార్థులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. సెలక్షన్ ప్రక్రియలో డిగ్రీ వైస్ ప్రిన్సిపాల్ అనూష, అధ్యాపకులు సుజాత, రాములు, యాదగిరి, ఏడుకొండలు, విజయ్ మరియు లతీఫ్ లు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ ఆగస్టు 22** జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ మన విశ్వకర్మ సోదరులకు విజ్ఞప్తి. ఈ మార్వాడి గో బ్యాక్ అనే నినాదం కచ్చితంగా గ్రామాల నుండి మండలాల నుండి తరిమికొట్టాలి. ఎందుకంటే మన దేశంలో ఎక్కడో రాజస్థాన్ నుంచి వచ్చి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ గ్రామాల మండలాల ఎంచుకొని ముందుగా టీ కొట్టు మరియు స్వీట్ షాపులుగా మొదలుపెట్టి అక్కడి నుండి వాళ్ళ దందాలు మొదలవుతాయి. కావున మన విశ్వకర్మ జాతీయులు సమయం వచ్చేసింది ఏ ఊరు మండలంలోనైనా గ్రామంలోనైనా ఈ మార్వాడి వాళ్లు ఎట్టి షాపులు పెట్టకుండా అడ్డుకోవాలి కట్టుదిట్టంగా ఎదుర్కోవాలి మన గ్రామాలలో మన తాతల ముత్తాతలు నుండి మన కులవృత్తి చేసుకుంటూ మన జీవనాన్ని సాగిస్తున్నాం. తాతముత్తాతలు నుండి మనము ఆర్థికంగా లేనందున విద్య పరంగా వెనుక పడ్డాం అందుకని మన కులవృత్తిని నమ్ముకున్నాం ఇప్పటికైనా ఆలోచించి మన కులవృత్తి చేసుకునేవాళ్లు ఆ మార్వాడి వాళ్ళ షాప్ లో ముందు కాకుండా మన ఊర్లో ఎక్కడో ఒక షాప్ పెట్టుకుని జీవనం సాగించాలి. ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్లకు తుత్తులుగా మారదు. ఆ మార్వాడి వాళ్లు చెప్పే పని బంగారం పని గాని వెండి పని గాని చేయకూడదు. ఎందుకంటే మనం చేయకుంటే ఆర్డర్లు పట్టుకోలేడు మనం అప్పటికప్పుడు చేసే పనులు కొన్ని ఉంటాయి . అప్పుడు మార్వాడి నుంచి వచ్చే పని చేయకూడదు మనవాళ్లు మార్వాడి వాళ్ళ దగ్గర చేయించుకున్న వస్తువులు రిపేర్ గా వస్తే చేయకూడదు అప్పుడు కష్టమర్కు అర్థమవుతుంది మన ఊరిలో కంసాలి దగ్గర వస్తువు చేయించుకుంటే ఏదైనా రిపేర్ అప్పటికప్పుడు చేసి ఇచ్చేవాడు కదా అనుకుంటారు జర ఆలోచించండి విశ్వకర్మ సోదరులారా మన వృత్తిని కాపాడుకుందాం మన బ్రతుకుదీరును కాపాడుకుందాం.ప్రతి ఒక్కరు ముందుకొచ్చి ఈ మార్వాడి ఆగడాలను అరికడదాం. జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ.

## రేషన్ కార్డు పంపిణీలో కానరాని అధికారులు



**నర్సంపేట ఆగష్టు22 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట మండలంలో రేషన్ కార్డుల పంపిణీలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కాంగ్రెస్ కార్యకర్తలు పంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నర్సంపేట రూరల్ అధ్యక్షుడు తనుగులు అంబేద్కర్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పంచడం పట్ల అధికారులు ఏమి చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు గ్రామాల్లో కడుతున్నారు. అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేస్తున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు గ్రామాల్లో కడుతున్నారు. అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేస్తున్నారని విమర్శించారు.గ్రామాలలో అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేమే ఇండ్లు ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు మీద వీరు దరఖాస్తు చేసి ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెడుతున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండించి దానిపై నర్సంపేట ఎమ్మార్వోకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు పంచడంలో నిర్లక్ష్యం వహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అప్పజెప్పడం పై తీవ్రంగా మండిపడుతూ నర్సంపేట ఎమ్మార్వో ని కలిసి భారతీయ జనతా పార్టీ నర్సంపేట రూరల్ మండల కమిటీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు గాదుగోని అనిల్ ,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బట్టు మదన్ , ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్ పురాని రమేష్ గోలి యుగంధర్ హర్షవర్ధన్, పుట్ట రోహిత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల స్థానిక సమస్యలపై పట్టింపు లేని ప్రభుత్వాలు

### - నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ వద్ద ఎంసిపిఐ(యు) ధర్నా



**నర్సంపేట ఆగష్టు22(సాక్ష్యం న్యూస్ ) :** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయి తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదని దాంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానికం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా రైతులు తాము వేసిన పంటల కోసం ఎన్నడూ లేని విధంగా యూరియా కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తప్పుదోవ పట్టించే విధంగా కావలసినంత యూరియా నిల్వలు ఉన్నాయని కొరత లేదని చెప్తూనే ఇంకోవైపు కేంద్రం వల్లనే కొరత ఏర్పడిందని చెప్పు రైతులను గందరగోళపరుస్తూ కావాల్సిన అంత యూరియా మాత్రం అందించడం లేదని ఇది రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి ప్రదర్శించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా తక్షణమే రైతుల సరిపడా యూరియా అందించాలని కోరారు. అలాగే రైతులకు కావాల్సిన పంట రుణాలు ఎక్కడా ఏ బ్యాంకు ఇవ్వడం లేదని తక్షణమే బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాకాల సీజన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాలన్నీ నీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధంగా మారి దోమలు ఈగలు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న కనీసం బ్లీచింగ్ ఫాగింగ్ పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని తక్షణమే స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని అలాగే మున్సిపల్ వార్డుల్లో గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తగిన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని పేదల నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే ఎక్కడికి అక్కడ ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్డిఓ ఉమా రాణి కి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న వంగల రాగసుధ ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబా బాబూరావు నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి అల్లి సాబ్ దామ సాంబయ్య మార్త నాగరాజు అనుమాల రమేష్ కర్నే సాంబయ్య స్వరూప సునీత హరిబాబు సామ్యూల్ గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వరంగల్ ఎంపీ డా కడియం కావ్య వినతి



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి%-%వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్%-%భూపాలపట్నం రోడ్) లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగాం నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ డా. కావ్య తెలిపారు.

## పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగింపు





**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ ఆగస్టు 22** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శుక్రవారం వాల్మీడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, వాల్మీడి గ్రామం నుండి తిగారం గ్రామం వరకు సుమారు రూ. 2 కోట్లు 80 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా మారుతాయని, రవాణా సమస్యలు తొలగిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తరువాత ఆమె పాలకుర్తి మండల కేంద్రానికి చేరుకొని, రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి మహిళా భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గారు, గ్రామీణ మహిళల శక్తివంతమైన భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి కీలకమని, మహిళా భవనం ద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు మహిళా అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..

మౌలిక వసతుల కల్పనకు

## పెద్దపీట కార్పొరేటర్ సునీత రాము యాదవ్



**మల్కాజ్గిరి ఆగస్టు 22 (సాక్ష్యం న్యూస్)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అన్నపూర్ణ సొసైటీ, శివగంగా, రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ నుంచి వచ్చే మురుగునీటితోపాటు వర్షాకాలంలో వర్షపు నీరు పొంగిపొర్లి కాలనీలలో ప్రవహించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి ఆర్సీసీ పైపుల నిర్మాణ పనులను చేపట్టామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి, నాయకులు మేకల రాము యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరు అనిల్ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను

## సచివాలయం వద్ద అరెస్టు చేసిన పోలీసులు



**సికింద్రాబాద్, ఆగస్టు 22 (సాక్ష్యం)...** సేవ్ హైదరాబాద్ ఛలో సచివాలయం పేరిట బీజేపీ పిలుపునివ్వడంతో శుక్రవారం పలువురు బిజెపి నేతలు తార్నాక డివిజన్ నుంచి సెక్రటేరియట్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పోలీసులు బీజేపీ నాయకులను సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పోచయ్య యాదవ్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులకు బెదిరేది లేదన్నారు.నగరంలో నెలకొన్న సమస్యలపై బీజేపీ పోరాడుతూనే ఉంటుందన్నారు. సేవ్ హైదరాబాద్ పేరుతో శాంతియుతంగా నిరసనలను చేస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.

బీజేపీ సెక్రటేరియట్ ముట్టడిలో

## పాల్గొని అరెస్ట్ అయిన జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**సికింద్రాబాద్, ఆగస్టు 22 (సాక్ష్యం)..** సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను నాచారం పోలీసులు అరెస్టు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల (సేవ్ హైదరాబాద్) గ్రేటర్ హైదరాబాద్ లో కరెంట్ షాక్ తో ఈ మధ్యనే చాలా మంది ప్రాణాలు కోల్పోవడం వీధీ దీపాల సమస్య, రోడ్లు, విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్య ఇతర ప్రభుత్వ అశ్రద్ధకు నిరసనగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రా%శీ% చందర్ రావు పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడికి వెళ్ల తున్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, క్రాంతి కుమార్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ గేమింగ్ బిల్లు ఐపీఎల్ పై ప్రభావం చూపుతుందా?

లోక్‌సభలో 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు' ఆమోదం పొందింది. ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిగా క్లోజ్ చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ భారతీయ క్రికెట్‌లో చాలా ప్రజాదరణ పొందింది. అయితే ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్న గేమ్‌లు, బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిషేధించనున్నారు. ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లకు అనుమతి లభించింది, కానీ బెట్టింగ్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు లక్ష్యం డిజిటల్ గేమింగ్ రంగానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేయడం. ఆటగాళ్ల ఆర్థిక ప్రయోజనాలు కాపాడటం. క్రీడా ప్రపంచానికి చెందిన నిపుణులు దీని ఫలితాలపై సందేహం వ్యక్తం చేశారు. భారతదేశంలో క్రికెట్ చాలా ప్రసిద్ధి చెందిందని, భారత క్రికెట్, దాని సంస్థలకు స్పాన్సర్‌లకు లోటు ఉండదని నివేదికలు చెబుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కారణం వ్యక్తిగత ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను స్పాన్సర్ చేయడానికి అనుమతి లేకపోవడం పెద్ద దెబ్బగా చెబుతున్నారు. నివేదికలో, డబ్బును చెల్లించే ఏదైనా ఫాంటసీ గేమ్ అప్లికేషన్ ప్రకటనను మనం చూడగలమా? ఆటగాడికి ఇలాంటి ప్రకటన కోసం డబ్బు లభించినట్లయితే, డబ్బు చెల్లించి ఆడే గేమ్‌లను ప్రమోట్ చేస్తారా? అనేది అనుమానంగా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధికారిక ఫాంటసీ స్పోర్ట్స్ భాగస్వామి 'డ్రీమ్11', ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ 'మై 11 సర్కిల్'తో కొత్త ఒప్పందం కుదుర్చుకుంది. భారత క్రికెట్ జట్టు టైటిల్ స్పాన్సర్‌ను డ్రీమ్11 దాదాపు 44 మిలియన్ డాలర్లు (సుమారు 358 కోట్ల రూపాయలు)కి తీసుకుంది. అదే సమయంలో, ఐపీఎల్ ఫాంటసీ గేమింగ్ హక్కులను 'మై 11సర్కిల్'5 సంవత్సరాలకు 628 కోట్ల రూపాయలకు (సుమారు 125 కోట్ల రూపాయలు) కొనుగోలు చేసింది. దీనితో పాటు, భారతదేశంలోని టాప్ క్రికెటర్లు (మాజీ క్రికెటర్లు, ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్లు) కూడా గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో వ్యక్తిగత ఒప్పందాలు చేసుకున్నారు. ఆన్‌లైన్ మనీ గేమింగ్‌ను అందించడం లేదా వాటిని సులభతరం చేయడంపై 3 సంవత్సరాల జైలు లేదా 1 కోటి రూపాయల జరిమానా విధించవచ్చు. ఇందులో ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లపై నిషేధం లేదు. అయితే, ఇందులో ఎలాంటి డబ్బు లావాదేవీలు ఉండకూడదు. యువత భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని తీసుకువచ్చామని ప్రభుత్వం తెలిపింది.




# పాక్‌తో ఆడితే తప్పేంటి..?

## అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు.
ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి? ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు.
పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.

# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు

## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది

## భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్

టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది. నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం. జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.
ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. 2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు.
ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.




# నాథన్ ఎడ్వర్డ్స్ పై కన్నేసిన ఐపీఎల్ ఫ్రాంచైజీలు!




వెస్టిండీస్ క్రికెట్‌లో ప్రతిభకు కొదవలేదు. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటే ప్రతిభావంతమైన ఆటగాళ్లు ప్రతీ ఏడాది వెలుగులోకి వస్తూనే ఉంటారు. కానీ ఆ ఆటగాళ్లు వెస్టిండీస్ తరఫున ఆడటం కంటే ఫ్రాంచైజీ లీగ్స్ ఆడటానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆర్థికంగా నష్టాల్లో ఉండటంతో సంపాదన కోసం ఆటగాళ్లు లీగ్‌ల బాట పట్టారు.అయితే ఈ ఏడాది వెస్టిండీస్ తరఫున మరో పేస్ సెన్సేషన్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న కరేబియన్ ప్రీమియర్ లీగ్(సీపీఎల్)లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ తరఫున అరంగేట్రం చేసిన నాథన్ ఎడ్వర్డ్స్.. సంచలన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ లెఫ్టార్మ్ పేసర్ మూడు మ్యాచ్‌ల్లోనే 6 వికెట్లు పడగొట్టాడు. ప్రత్యేకమైన బౌలింగ్ శైలిలో ప్రత్యర్థులను హడలెత్తిస్తున్నాడు. మిచెల్ స్టార్క్, మిచెల్ జాన్సన్ వంటి దిగ్గజ లెఫ్టార్మ్ బౌలర్ల తరహాలో చెలరేగుతున్నాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు సంధిస్తున్నాడు. అతని బౌలింగ్ శైలిని చూసి క్రికెట్ విశ్లేషకులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. భవిష్యత్తులో గొప్ప బౌలర్ అవుతాడని కితాబిస్తున్నాడు. అయితే ఈ విండీస్ నయా సెన్సేషన్.. ఐపీఎల్ 2026 మినీ వేలంలో కోట్లు కొల్లగొడుతాడని, అతని కోసం ఫ్రాంచైజీలు ఎగబడతాయని కూడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సీఎస్‌కేతో పాటు కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ వంటి ఫ్రాంచైజీలు నాథన్ ఎడ్వర్డ్స్ కోసం పోటీపడే అవకాశం ఉంది. ముఖ్యంగా సీఎస్‌కే ఎడ్వర్డ్స్ కోసం తీవ్రంగా ప్రయత్నించవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే సీఎస్‌కే మతీష పతీరణ ఉండగా.. అతనికి అండగా రాణించే బౌలర్ కరువయ్యాడు. దాంతోనే ఎడ్వర్డ్‌ను తీసుకోని బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచనలో సీఎస్‌కే ఉన్నట్లు తెలుస్తోంది.




# రింకూ సింగ్ సూపర్ సెంచరీ

**2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌కు అదిరే న్యూస్. ఆల్‌రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు.**

రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరఠ్ మావెరిక్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా గోరఖ్‌పూర్‌తో లఖ్‌నవూ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రింకూ శతకం బాది ఔరా అనిపించాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 8 సిక్స్‌లు, 7 ఫోర్లు ఉండడం విశేషం. అయితే మేరఠ్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్‌కే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్‌పూర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్‌లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు. కాగా, రీసెంట్‌గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్‌లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500ం పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్‌తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు. వచ్చే నెల 09న ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో రింకూ సెంచరీతో రాణించడం భారత్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం అతడు యూపీ లీగ్‌లో ఆడుతున్నాడు. ఇది రింకూకు ప్రాక్టీస్‌గానూ ఉపయోగపడుతుంది. అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే, భారత్‌కు భారీ స్కోర్లు ఖాయం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత 14న పాకిస్థాన్, 19న ఒమన్‌తో తలపడనుంది.

### ఆసియా కప్‌కు టీమ్‌ఇండియా జట్టు

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# బెంగళూరు మ్యాచ్‌లన్నీ బదలాయింపు

2025 మహిళల వన్డే వరల్డ్‌కప్ 2025 రీ షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30న ప్రారంభమైన టోర్నీ నవంబర్ 02న ముగుస్తుంది. అయితే ముందుగా ప్రకటించి షెడ్యూల్ ప్రకారం బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. భద్రకా కారణాల వల్ల చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌లను ఐసీసీ ఇప్పటికే రద్దు చేసింది. ఈ మ్యాచ్‌లనే ఐసీసీ రీ షెడ్యూల్ చేసి, శుక్రవారం ప్రకటించింది. భారత్ జట్టు బెంగళూరులో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్, ఓ లీగ్ మ్యాచ్ ఉన్నాయి. అలాగే నాకౌట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఉన్నాయి. అలాగే పాకిస్థాన్ జట్టు ఫైనల్‌కు చేరుకోకపోతే, ఫైనల్ మ్యాచ్ కూడా బెంగళూరులోనే జరగాల్సి ఉంది. తాజాగా ఈ మ్యాచ్‌లు అక్కడ నుంచి షిఫ్ట్ అయ్యాయి. బెంగళూరు మ్యాచ్‌లను నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియానికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఐసీసీ తాజాగా ప్రకటన చేసింది. అయితే మ్యాచ్ తేదీలు, తలపడాల్సిన ప్రత్యర్థులు అన్ని అలాగే ఉంటాయి. వేదిక మాత్రమే మారుతుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టీమ్‌ఇండియా మ్యాచ్‌లు, నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరుగుతాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంటే, ఆ మ్యాచ్ శ్రీలంకలో జరుగుతుంది.



# చిరంజీవి గారిని మీరందరూ ఎలా చూడాలనుకుంటున్నారో అలా "మన శంకరవరప్రసాద్ గారు"లో రెండింతలు చూస్తారు

## సినిమా మీ అందరి అంచనాలని అందుకుంటుంది: టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ అనిల్ రావిపూడి

### మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ మూవీ టైటిల్ "మన శంకరవరప్రసాద్ గారు", మాస్ హిస్టీరియా గ్లింప్స్ లాంచ్

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ



టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. #Mega157, #ChiruAnil వర్కింగ్ టైటిల్స్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు.

ఈ చిత్రానికి "మన శంకరవరప్రసాద్ గారు" అనే టైటిల్ పెట్టారు. "పండగకి వస్తున్నారు" అనేది ట్యాగ్‌లైన్. టైటిల్ రివీల్ గ్లింప్స్ స్టైలిష్ మాస్ ఎంటర్‌టైనర్‌కు టోన్ సెట్ చేసింది. చిరంజీవి కారులో పవర్ ఫుల్ ఎంట్రీ ఇస్తూ, సిగరెట్ వెలిగిస్తూ, తన ట్రేడ్ మార్క్ స్వాగ్ లో కమాండోల పక్కన నడుస్తుండగా గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సిగరెట్ విసిరేస్తున్నప్పుడు టైటిల్ రివీల్ అవుతుంది. విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్ ని మరింత సర్ ప్రైజ్ చేసింది.

మన శంకరవరప్రసాద్ గారు మెగాస్టార్ కే కాదు, అనిల్ రావిపూడి సిగ్నేచర్ స్టైల్ లో చిరంజీవిని చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులందరికీ పర్ఫెక్ట్ బర్త్ డే ట్రీట్ అందించారు.

డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిరంజీవి ఎవర్ గ్రీన్ చరిస్మాని, స్టయిల్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌లోనూ మెగా చరిస్మా అదిరిపోయింది. చివర్లో వచ్చే గుర్రం సీన్ అయితే మైండ్‌బ్లోయింగ్. ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే "బాస్.. బాస్" చాంట్స్ క్యారెక్టర్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లేశాయి. అందులోనే మరో సర్ప్రైజ్ రౌడీ అల్లుడులోని కల్ట్ సాంగ్ లవ్ మీ మై హీరోను భీమ్స్ సిసిరోలియో కొత్తగా రీమిక్స్ చేయడం పక్కా నాస్టాల్జియా ఫీల్ ఇచ్చింది.

సినిమాటోగ్రాఫర్ సమీర్ రెడ్డి కెమెరా వర్క్ అదిరిపోయింది. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ని హీరోయిజంతో ఎలివేట్ చేస్తూ టాప్ నాచ్ లుక్ ఇచ్చారు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలా రిచ్‌గా ఉన్నాయి. సినిమా బిగ్ విజువల్ ట్రీట్ ఇవ్వబోతోంది.

మెగా ఫ్యాన్స్‌కి, సినిమా లవర్స్‌కి ఈ గ్లింప్స్ పర్ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్. మెగాస్టార్ ఇంత యంగ్, చార్మింగ్ లుక్‌లో కనిపించడం సెలబ్రేషన్‌లా మారిపోయింది.



అంతే కాదు వెంకటేశ్ వాయిస్ ఓవర్ కూడా మరింత స్టార్ అట్రాక్షన్ ఇచ్చింది.

ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్‌గా, ఏ.ఎస్. ప్రకాశ్ ఆర్ట్ డైరెక్టర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో-రైటర్స్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

మాస్, స్టయిల్, నాస్టాల్జియాని పర్ఫెక్ట్‌గా మిక్స్ చేసిన మన శంకరవరప్రసాద్ గారు ఈ సంక్రాంతికి థియేటర్స్‌లో అదరగొట్టబోతోంది. మెగాస్టార్ బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ ట్రడిషన్‌ని కంటిన్యూ చేయనుంది.

టైటిల్ గ్లిమ్స్ లాంచ్ ఈవెంట్లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. చిరంజీవి గారి బర్త్డే సందర్భంగా ఈ సినిమా గ్లిమ్స్, ఆయన లుక్ పరిచయం చేయాలనుకున్నాం. గ్లింప్స్ కి రెస్పాన్స్ అదిరిపోయింది. చిరంజీవి గారి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన కం బ్యాక్ తర్వాత మెగా స్వాగ్ చూడాలని ఒక కోరిక ఉండేది. నాకు ఎప్పుడు ఆ అవకాశం వస్తుందని ఎదురు చూశాను. ఫైనల్ గా ఆ అవకాశం వచ్చింది. చిరంజీవి గారిని మీరందరూ ఎలా చూడాలనుకుంటున్నారో అలా సంక్రాంతికి రెండింతలు చూస్తారు. పాటలు, ఎంటర్టైన్మెంట్ అన్ని అద్భుతంగా కుదిరాయి. చిరంజీవి గారి అసలు పేరు శివశంకర వరప్రసాద్ లో నుంచి మేము శంకరవరప్రసాద్ తీసుకుని ఈ సినిమాలో క్యారెక్టర్ కి పెట్టడం జరిగింది. దాన్నే.. మన శంకరవరప్రసాద్ గారు'గా చేసి సినిమాకి టైటిల్ గా పెట్టాం. క్యాప్షను పండగకి వస్తున్నారు. గింప్స్ కి విక్టరీ వెంకటేష్ గారు వాయిస్ ఇచ్చారు. ఈ సందర్భంగా విక్టరీ వెంకటేష్ గారికి థాంక్యూ. ప్రస్తుతానికి వాయిస్ ఇచ్చారు. వెరీ సూన్ ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి గారు విక్టరీ వెంకటేష్ గారి కాంబో ఎలా ఉంటుందో ఈసారి పండక్కి చూస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి చాలా థ్యాంక్స్. చిరంజీవి గారి పాట ఆయన ఆట ఆయన మేనేజర్స్ ఆయన ఫైట్స్ ఆయన లుక్స్ అభిమానించని వాళ్ళు అనుకరించని వాళ్ళు ఎవరు ఉండరు. ఎక్కడో చోట ఆయన ప్రభావం ఉంటుంది. అలాంటి మెగాస్టార్ చిరంజీవి గారిని నా కంటితో ఎలా చూడాలనుకున్నానో అలా చూసే అవకాశం వచ్చింది. ఈ గ్లింప్స్ జస్ట్ శాంపిలే. సినిమాలో ఇంకా చాలా వున్నాయి. ఈ లుక్ కోసం మేము చేసింది ఏమీ లేదు. ఇందులో చిరంజీవి గారు 95% ఒరిజినల్. ఆయన సినిమా కోసం వెయిట్ లాస్ అయ్యారు. చాలా కేర్ తీసుకున్నారు. నా అదృష్టం కొద్దీ అంతా అద్భుతమైన లుక్ దొరికింది. ఈ క్రెడిట్ అంతా చిరంజీవి గారికి దక్కుతుంది. ఆయన మార్నింగ్ ఈవినింగ్ జిమ్ చేసి లుక్ ని మైంటైన్ చేస్తున్నారు. బీమ్స్ కి ఐడియా చెప్పగానే చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. అలాగే విజువల్స్ సమీర్ రెడ్డి గారు అదరగొట్టారు. మన శంకర వరప్రసాద్ గారు మీ అంచనాలకు తగ్గట్టే సంక్రాంతికి వస్తున్నారు.

ప్రొడ్యూసర్ సుష్మిత కొణిదెల మాట్లాడుతూ.. నాన్నగారి పుట్టిన రోజున ఆయనతో లేకుండా మీ అందరి ముందు ఇలా ఉండడం బహుశా ఇదే ఫస్ట్ టైం. ఇది వెరీ స్పెషల్ మూమెంట్. అనిల్ గారికి సాహు గారికి థాంక్యూ. ఇది నాకు లైఫ్ టైం ఎక్స్పీరియన్స్. ఇదే స్టైల్ తో ఇంకా ఎనర్జీతో సంక్రాంతికి వస్తున్నాం. మీ ప్రేమ అభిమానాలు ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. మన మెగాస్టార్ కి వెరీ హ్యాపీ బర్త్డే.

ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ గ్లిమ్స్ చూసి మేము ఎంత హ్యాపీగా ఫీల్ అయ్యామో ఫాన్స్ అంతకంటే రెట్టింపైన ఉత్సాహంతో ఉన్నారు. నేను, అనిల్ గారు చిరంజీవి గారి సినిమాలు ఎలా చూసామో ఎలా చూడాలనుకుంటున్నామో అలానే ఇందులో చిరంజీవి గారిని చూపించాం. యూత్ ఫ్యామిలీ ఫ్యాన్స్.. అన్ని జనరేషన్స్ కి ఈ సినిమా నచ్చుతుంది.



# మిస్టర్ రోమియో టీజర్ లాంచ్ చేసిన శ్రియా శరణ్

## యంగ్ జనరేషన్ కి నచ్చేలా మిస్టర్ రోమియో

శ్రీ లక్ష్మి ఆర్ట్స్, మీడియా 9 క్రియేషన్స్ బ్యానర్ పై నేతి శ్యామ్ సుందర్ నిర్మాతగా మనోజ్ కుమార్ కటోకర్ దర్శకత్వం వహించిన మ్యూజికల్ ఫిలిం మిస్టర్ రోమియో. ఏ రీల్ లైఫ్ స్టోరీ అనే ట్యాగ్ లైన్ తో రూపొందించారు. గురుచరణ్ నేతి, జుహీ భట్, అమిషి రాఘవ్ హీరో హీరోయిన్స్ గా నటించారు. ఎస్ కే ఖాదర్, నవనీత్ బన్సాలి, కుల్దీప్ రాజ్ పురోహిత్ ముఖ్య పాత్రల్లో నటించారు. చైతన్య గరికిన స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. ప్రజ్వల్ క్రిష్ సంగీతం అందించారు.

గురువారం ఈ మూవీ టీజర్ రిలీజ్ చేసిన హీరోయిన్ శ్రియా శరణ్ టీమ్ కు బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో గురు చరణ్ నేతి మాట్లాడుతూ.. "ఇదొక క్యూట్ లవ్ స్టోరీ. మనోజ్ కుమార్ గారు ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. యువతను ఆకట్టుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ప్యాషనేట్ టీం తో చేసిన ఈ ఫిలిం అందరికీ నచ్చేలా ఉంటుంది. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన శ్రియ గారికి, కరుణ కుమార్ గారికి ధన్యవాదాలు" అని చెప్పారు.

దర్శకుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.."ఇది చిన్న సినిమా అయినా విజువల్ గా మాత్రం పెద్ద సినిమా చూసిన అనుభవం కలుగుతుంది. సినిమా మొత్తం ఆల్మోస్ట్ పూర్తయిపోయింది. ప్రస్తుతం ఆర్ఆర్ వర్క్ జరుగుతుంది. మరో నెలలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. గురు చరణ్ ను సినిమాల్లో లాంచ్ చేయడానికి ముందుగా ఇలాంటి మ్యూజికల్ ఫిలిం ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయాలని అనుకున్నాం. వారి తండ్రి శ్యామ్ సుందర్ గారు చాలా సపోర్ట్ చేశారు. గురు చరణ్ చాలా ఎనర్జిటిక్ గా నటించాడు. తన పర్ఫార్మెన్స్ అందరూ మెచ్చేలా ఉంటుంది. తను తప్పకుండా పెద్ద హీరో అవుతాడు. తనలో టాలెంట్ చాలా ఉంది. అందరూ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నా. విజువల్ గా మేం ఊహించిన దానికంటే డబుల్ రిజల్ట్ ను అందించాడు సినిమాటోగ్రాఫర్ చందు. తను భవిష్యత్తులో బెస్ట్ టెక్నీషియన్ గా ఎదుగుతాడు" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ.. "సినిమాల్లో చిన్నది పెద్దది అని తేడా ఉండదు. అది క్రియేట్ చేసే వండర్స్ ను బట్టి అది లెక్కలోకి వస్తుంది. మనోజ్ గారితో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. యంగ్ జనరేషన్ కి నచ్చేలా ఈ ఫిలిం ను రూపొందించారు. ఒక ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ గా ఆయనకున్న అనుభవాన్ని ఈ చిత్రం ద్వారా చూపించారు. ఈ సినిమా చాలా బాగుండటమే కాదు కొత్త ఒరవడిని సృష్టించబోతుంది. గురు చరణ్ కి మొదటి సినిమా అయినా చాలా బాగా నటించారు. తను భవిష్యత్తులో మరింత పెద్ద హీరో అవుతాడని ఆశిస్తున్నా" అని అన్నారు.

శ్రియా శరణ్ మాట్లాడుతూ.."టీజర్ చాలా బాగుంది. మూవీ కూడా బ్యూటిఫుల్ గా ఉంటుంది. గురు చరణ్ అద్భుతంగా నటించారు. తనలో మంచి నటుడు ఉన్నాడు. టీజర్ లో కార్తీక్ గా కనిపించిన చరణ్ నటన బాగుంది. 'నాకు రియల్ లవ్ కావాలి. రీల్స్ లవ్ కాదు' అని చరణ్ చెప్పే డైలాగ్ అందర్నీ ఆకట్టుకుంటుంది. హీరోగా తను మరిన్ని సినిమాలు తీయాలని కోరుతూ ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ మనోజ్ తో ఎప్పుడు మాట్లాడిన సినిమాలు, కథలు గురించే చెబుతారు. ఇప్పుడు ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీని తీశారు. ఈ కథ యూత్ ని మెస్మరైజ్ చేసేలా ఉంటుంది. యంగ్ టీమ్ అంతా కలిసి చేసిన ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. ఇందులో పార్ట్ అయిన ప్రతి ఒక్కరికి ఈ చిత్రం విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు.

# RB చౌదరి నిర్మాతగా సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై 99వ చిత్రంగా రానున్న 'విశాల్ 35' ప్రాజెక్ట్‌లో నటించనున్న అంజలి

అంజలి ప్రస్తుతం చాలా సెలెక్టివ్‌గా పాత్రలను ఎంచుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విశాల్ 35వ ప్రాజెక్ట్‌లోకి అంజలి వచ్చేశారు. వరుస సక్సెస్‌లతో ఉన్న విశాల్ ఇప్పుడు తన కెరీర్‌లో 35వ ప్రాజెక్ట్‌ని పట్టాలెక్కించారు. చివరగా 'మద గద రాజా' అంటూ అంజలి, వరలక్ష్మి శరత్ కుమార్‌లతో విశాల్ చేసిన సందడికి కాసుల వర్షం కురిసింది. మళ్లీ ఇప్పుడు విశాల్, అంజలి కాంబోలో సినిమా రాబోతోంది. విశాల్ 35 ప్రాజెక్ట్‌ని ప్రముఖ నిర్మాత ఆర్బీ చౌదరి ప్రతిష్ఠాత్మక బ్యానర్ సూపర్ గుడ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది.



తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో అంజలి కీలక పాత్రను పోషించబోతోన్నారు. ఈ మేరకు విశాల్ 35 ప్రాజెక్ట్‌లోకి అంజలి వచ్చేశారన్నట్టుగా టీం ప్రకటించింది. ఈ మూవీకి ఎన్.బి. శ్రీకాంత్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దురైరాజ్ కళా దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. మార్క్ ఆంటోనీ విజయం తర్వాత జి.వి. ప్రకాష్ కుమార్ మరోసారి ఈ చిత్రానికి విశాల్‌తో కలిసి పనిచేస్తున్నారు. నటి దుషార విజయన్ విశాల్ సరసన కథానాయికగా నటించనున్నారు.

ఈ కొత్త చిత్రానికి రవి అరసు దర్శకత్వం వహించనున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తున్నారు. నటుడు విశాల్, దర్శకుడు రవి అరసు కాంబోలో ఇది మొదటి చిత్రం. ముఖ్యంగా 'మధ గజ రాజా' చిత్రం ఘన విజయం తర్వాత విశాల్ మరోసారి సినిమాటోగ్రాఫర్ రిచర్డ్ ఎం. నాథన్‌తో జతకట్టడం విశేషం.

ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు చెన్నైలో అట్టహాసంగా జరిగిన సంగతి తెలిసిందే. దర్శకుడు వెట్రిమారన్, శరవణ సుబ్బయ్య (సిటిజన్), మణిమారన్ (NH4), వెంకట్ మోహన్ (అయోగ్య), శరవణన్ (ఎంగేయుమ్ ఎప్పోదుం), నటులు కార్తీ, జీవా, డిఓపి ఆర్థర్ ఎ విల్సన్, పంపిణీదారు తిరుప్పూర్ సుబ్రమణ్యం వంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సినిమాకు సంబంధించిన ఇతర వివరాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు.



# మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ "త్రిశంకినీ" టైటిల్ లాంఛ్

ఎన్. బి. జె. ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా "త్రిశంకినీ". ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ – మెగాస్టార్ చిరంజీవి అన్నగారి బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. మెగాస్టార్ గారు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి, తన నటన, డ్యాన్సులతో మనల్ని అలరించాలని కోరుకుంటున్నా. అలాగే మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశంకినీ సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా. ఈ సినిమా మంచి విజయం సాధించాలి, మీరంతా సపోర్ట్ చేయాలి అన్నారు.

నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ – ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి గారి 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. నాకు సినిమాలంటే ప్యాషన్. కృష్ణ గారి అభిమానిని. గతంలో పాటలు కూడా రాశాను. ఓ చిత్ర రూపకల్పనకు ప్లాన్ చేశాం. రంజిత్ గారితో పరిచయం ఏర్పడింది. త్రిశంకినీ సినిమా గురించి చెప్పినప్పుడు తప్పకుండా మనం ట్రావెల్ చేద్దామని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వచ్చింది. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ లో ఓ సరికొత్త మూవీ చేశాం. మా మూవీకి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ – నేను చిరంజీవి గారి అభిమానిని. మాది తిరుపతి. చదువుకునే రోజుల నుంచి ఆయన సినిమాలు క్రమం తప్పకుండా చూస్తుంటేవాళ్లం. నేను ఏ ఊరిలో ఉన్నా అక్కడ తప్పకుండా మెగాస్టార్ గారి బర్త్ డే సెలబ్రేట్ చేస్తుంటాను. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మా త్రిశంకినీ సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

అతిథిగా వచ్చిన డా.రాజేంద్ర మాట్లాడుతూ – త్రిశంకినీ సినిమా టైటిల్ లాంఛ్ కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో సరికొత్తగా ఉంటుంది. ఇలాంటి మూవీని మీరు ఇప్పటిదాకా చూసి ఉండరు. అంత కొత్తగా డైరెక్టర్ రంజిత్ కుమార్ గారు ఈ సినిమాను రూపొందించారు. ఆయన కాలేజ్ లెక్చరర్ గా ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఇప్పుడు సినిమా మాధ్యమం ద్వారా కళారంగానికి సేవ చేయాలని ముందుకొచ్చారు. ఈ త్రిశంకినీ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.

# ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి' దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన టైటిల్ గ్లింప్స్ , బ్లాక్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్‌ను డై-హార్డ్ సినిమా బఫ్‌గా ప్రజెంట్ చేసిన టైటిల్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలను సృష్టించింది. వివేక్ & మెర్విన్ స్వరపరిచిన 'నువ్వుంటే చాలే' అనిరుధ్ రవిచందర్ పాడగా, రామ్ పోతినేని స్వయంగా రాసిన లిరిక్స్ వైరల్ గా మారి అందరిని ఆకట్టుకుంది.



ఇప్పుడు, మేకర్స్ ఈ సినిమా థియేటర్ రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది సినిమా విడుదలకు సరైన డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ స్టైలిష్ ఎనర్జిటిక్ అవాతర్ లో కనిపించి థియేటర్లలో ఫెస్టివల్ వైబ్ ని సెట్ చేశారు.ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ప్రముఖ సినీ సూపర్ స్టార్ పాత్రను పోషించారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, VTV గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించారు.

ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.

రిలీజ్ డేట్ అనౌన్స్ కావడంతో, ఈ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు ప్రమోషన్స్ ని ముమ్మరం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756